మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను


నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :216 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 03-01-2025 పేజీలు :4 వెల : 2రూ

# సంక్రాంతికే రైతు భరోసా..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. రైతుభరోసా నగదును ఈ నెలలోనే ఇవ్వనున్నట్లు పేర్కొంది.. రైతు భరోసా అమలు పై కేబినెట్ సబ్ కమిటీ గురువారం భేటీ అయింది.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలనే ముఖ్య ఉద్దేశంతో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించిదన్నారు. ఈ మేరకు సబ్ కమిటీ రైతు భరోసా అమలు కోసం ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించింది.. రైతుల నుంచి జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత ఫీల్డ్ సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాగు భూముల వివరాలు ధ్రువీకరించి, జనవరి 14 నుంచి రైతు భరోసా అమలు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

సాగులో లేని భూములకు భరోసా లేదు:

పంట పండించే ప్రతి రైతుకు రైతుభరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. సాగులో లేని భూములకు రైతు భరోసా అందించకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ ప్రకారం 1.53 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తేల్చగా, సాగులో లేని భూములను తొలగించిన తరువాత 1.30 కోట్ల ఎకరాలకు భరోసా అందించే అవకాశం ఉంది.

సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా భూముల గుర్తింపు:

రైతు భరోసా ప్రయోజనం నేరుగా సాగు చేస్తున్న రైతులకు అందేలా వ్యవసాయ అధికారులు ఫీల్డ్ సర్వే నిర్వహించనున్నారు. శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా ఖచ్చితమైన సాగు భూములను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు.

ముగింపు దశకు చర్చలు:

రేపు సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రైతు భరోసా పై తుది నివేదిక అందించనున్నారు. ఈ చర్చల తరువాత, ఎల్లుండి క్యాబినెట్ సమావేశంలో రైతు భరోసా పై తుది నిర్ణయం వెలువడనుంది.

రైతుల ఆకాంక్షలకు తగిన విధంగా%ౌ

%ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రైతులకు మేలుచేయడం లక్ష్యంగా ఉన్నాయని, రైతు భరోసా పథకం రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందనే నమ్మకం ఉందని మంత్రులు పేర్కొన్నారు.

## జేఎల్ పోస్టులకు 10-15 రోజుల్లో ధ్రువపత్రాల పరిశీలన..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జనవరి 2: కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కాలేజీల రూపురేఖలు మారనుంది. తొలిసారిగా సర్కారు కాలేజీలలో 1,239 మంది శాశ్వత అధ్యాపకులు విధుల్లో చేరనున్నారు. ఈ మేరకు జూనియర్ లెక్చరర్ల ఎంపిక జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఇంటర్ విద్యాశాఖకు అందజేసింది. వాస్తవంగా 1,392 మంది నియామకాలకు 2022 డిసెంబరులో టీజీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయగా.. పలు కారణాల రిత్య అప్పటి నుంచి జాప్యం జరుగుతూ వచ్చింది. ఆంగ్లం సబ్జెక్టుపై వ్యాజ్యం నమోదైన నేపథ్యంలో 153 పోస్టులు పెండింగ్‌లో పడ్డాయి. దీంతో మిగతా పోస్టులకు ఎంపికైన వారి నియామక ప్రక్రియను చేటప్పారు. ఈ పోస్టులకు ధ్రువపత్రాల పరిశీలన వచ్చే 10-15 రోజుల్లో జరగనున్నట్లు సమాచారం. ఎంపికైన వారికి సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసి ఆ వెనువెంటనే పోస్టింగ్ ఇస్తామని వెల్లడించాయి. దీంతో ఈ ఏడాది ఫిబ్రవరిలోపే జూనియర్ లెక్చరర్లు విధుల్లో చేరే అవకాశం ఉంది.కాగా రాష్ట్రంలో 424 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. వాటిలో మంజూరైన బోధన పోస్టులు 6,008. వీటిల్లో ప్రస్తుతం 900 మంది రెగ్యులర్ అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ ఉన్నారు. మరో 3,500 మంది కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించారు. ఆ ప్రకారంగా ప్రస్తుతం 4,400 మంది విధుల్లో ఉన్నారు. కొత్తగా 1,239 మంది రానున్నారు. దీంతో శాశ్వత అధ్యాపకుల సంఖ్య 5,639కి చేరుకుంటుంది. ఖాళీలు 369 మాత్రమే ఉంటాయి. పెండింగ్‌లో ఉన్న ఆంగ్లం పోస్టులు 153 కూడా భర్తీ అయితే ఖాళీలు 216కు తగ్గుతాయి. ఇక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 24 జూనియర్ కళాశాలలు కొత్తగా ఏర్పాటయ్యాయి. వాటిల్లో 19 కాలేజీలకు అధ్యాపక పోస్టులను ఇంతవరకు మంజూరు కాలేదు. ఆయా విద్యా సంస్థల్లో బోధన, బోధనేతర పోస్టులు 400 అవసరమని కొద్ది నెలల క్రితమే ఇంటర్ విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. అయినా వాటిని సర్కారు ఇంకా మంజూరు చేయలేదు. ప్రస్తుతం వీటిల్లో 1,654 మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తున్నారు. రెగ్యులర్ అధ్యాపకులు విధుల్లో చేరితే వారిని ఏం చేస్తారనేది తేలాల్సి ఉంది. మరోవైపు వచ్చే విద్యా సంవత్సరం(2025-26)లో ఇంటర్‌కు కొత్త సిలబస్ అందుబాటులోకి రానుంది.

## దీప్తి జివాంజి, జ్యోతి యర్రాజీకి అభినందనలు తెలిపిన కేటీఆర్



నమస్తే హైదరాబాద్ : అర్జున అవార్డులకు ఎంపికైన తెలంగాణ బిడ్డ దీప్తి జివాంజి, ఏపీకి చెందిన జ్యోతి యర్రాజీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వ వేదికపై భారత కీర్తి పతాకాన్ని ఎగరేసి.. వంద కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి అర్జున అవార్డులకు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు చెప్పారు. పారా అథ్లెట్ దీప్తి, అథ్లెట్ జ్యోతి యర్రాజీ అవార్డులకు ఎంపికై తెలుగు రాష్ట్రాల ఖ్యాతిని దేశం దశదిశలా వ్యాపింపజేశారన్నారు. భవిష్యత్‌లో ఇలాగే మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం గురువారం జాతీయ క్రీడా పురస్కారాలు ప్రకటించింది. ఈ ఏడాది మొత్తం 32 మందికి అర్జున పురస్కారాలకు ఎంపికయ్యారు. మను బాకర్, గుకేశ్, ప్రవీణ్ కుమార్, హర్మన్ ప్రీత్ సింగ్‌లు ఖేల్‌రత్న అవార్డులకు ఎంపిక చేసింది. పలువురు క్రీడాకారులకు అర్జున అవార్డులు ప్రకటించింది. అందులో తెలుగు రాష్ట్రాల నుంచి అథ్లెటిక్స్ విభాగంలో యర్రాజీ జ్యోతి, పారా అథ్లెటిక్స్ నుంచి జీవాంజి దీప్తిలకు అర్జున

## న్యూ ఆర్లీన్స్‌లో ఉగ్రదాడిని ఖండించిన ప్రధాని మోదీ

నమస్తే హైదరాబాద్ : న్యూ ఓర్లీన్స్‌లో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయిన ఉగ్రదాడిని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఖండించారు . "న్యూ ఓర్లీన్స్‌లో జరిగిన పిరికి ఉగ్రవాద దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. మా ఆలోచనలు, ప్రార్థనలు.. బాధితులు.. వారి కుటుంబాలతో ఉన్నాయి. ఈ విషాదం నుంచి కోలుకునేందుకు కావాల్సిన మనోధైర్యం, బలం వారికి లభించాలి" అని మోదీ ట్వీట్ చేశారు.కొత్త సంవత్సరం వేళ అమెరికాలో జరిగిన దారుణ ఘటన ఇది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్న జనంపైకి దూసుకెళ్లిన ఓ కారు దారుణ మారణహోమానికి కారణమైంది. ఘటనలో 15 మంది చనిపోయారు. 30 మంది గాయపడ్డారు. అమెరికాలోని న్యూ ఓర్లీన్స్ కెనాల్, బోర్బన్ స్ట్రీట్‌లో జరిగిందీ దారుణం. ఓ వ్యక్తి కావాలనే న్యూ ఇయర్ వేడుకల్లో ఉన్న ప్రజల మీదకు కారును వేగంగా తీసుకెళ్లాడు. తర్వాత కారు దిగి విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. అయితే ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదు.. ఇది తీవ్రవాద ఘటనగా పోలీసులు భావిస్తున్నారు. సమీపంలో పేలుడు పదార్థాలు లభించాయి. ఈ ఘటనపై విచారణ పూర్తిగా ఉగ్రకోణంలోనే సాగుతోందని %ఖీదీ×% తెలిపింది. ఈ మేరకు అనుమానితుడికి సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు తెలిపింది న్యూ ఓర్లాన్స్ దాడి వెనక ఐసిస్ హస్తం ఉందా? %ఖీదీ×% సేకరించిన ఆధారాలపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ కీలక వ్యాఖ్యలు



చేశారు. దుండుగుడి వాహనంలో ఐసిస్ జెండాలతోపాటు పేలుడు పదార్థాలు ఉన్నట్లు %ఖీదీ×% తెలిపిందని బైడెన్ చెప్పారు. తాను ఐసిస్‌తో స్ఫూర్తి పొందినట్లు దాడికి ముందు సోషల్ మీడియాలో దుండుగుడు పోస్ట్ పెట్టాడు. గతంలో అమెరికా ఆర్మీలో పని చేసిన షంసుద్ దిన్ జబ్బార్(42)ను ఈ దాడికి ప్రధాన సూత్రధారిగా అక్కడ ప్రభుత్వ ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. నిందితుడు ఐసిస్ లోన్ ఉల్ఫ్‌గా చెబుతున్నారు. ఓ ఉగ్రవాద సంస్థ ద్వారా ప్రభావితం చెంది చిన్న గ్రూపులుగా లేదా ఒంటరిగా దాడి చేసే వారిని లోన్ ఉల్ఫ్‌గా పిలుస్తుంటారు. ఘటన అనంతరం పోలీసుల కాల్పుల్లో షంషుద్దీన్ చనిపోయాడు.

## పేద కుటుంబంలో పుట్టి సైంటిస్ట్‌గా ఎదిగిన యువతి..



నమస్తే హైదరాబాద్ : ఆమె లక్ష్యానికి పేదరికం అడ్డురాలేదు.. మారుమూల పల్లెటూరు, పేద కుటుంబంలో పుట్టి.. అనేక కష్టాలు ఎదుర్కొని.. పట్టుదలతో చదివింది. జాతీయ స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది.పేద కుటుంబంలో జన్మించిన పోలేపొంగు శ్రీలత ఐసీఏఆర్ %-% ఏఆర్ఎస్ 2023 నోటిఫికేషన్‌లో ఆల్ఇండియా ఐదో ర్యాంకు సాధించింది. ఓపెన్ క్యాటగిరి లో ఏఆర్ఎస్ సైంటిస్ట్‌గా సెలెక్ట్ అయ్యింది శ్రీలత. నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం సుబ్లేడు గ్రామానికి చెందిన పోలపొంగు శ్రీలత అగ్రికల్చర్ సైంటిస్ట్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (%ూూ=దీ%) ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలో జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఈమేరకు ప్లాంట్ పాథాలజీ(మొక్కల వ్యాధి అధ్యయన శాస్త్రం) విభాగం ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా ఐదో ర్యాంకు సాధించింది. దీంతో జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐకార్) లో శాస్త్రవేత్తగా అవకాశం

2లో

## రైతు భరోసాపై రేవంత్ సర్కార్ వేగంగా అడుగులు

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జనవరి 2: రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలపై సబ్ కమిటీ చర్చించనుంది. రైతు భరోసాపై నివేదికను తయారుచేసి ఈనెల 4న కేబినెట్ ముందు సబ్ కమిటీ ఉంచనుంది. రైతు భరోసాకు సీలింగ్ పెట్టడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఉద్యోగస్తులకు, ప్రజా ప్రతినిధులకు, ఐటీ పేయర్స్‌కు రైతు భరోసాపై సబ్ కమిటీ చర్చించనుంది. తెలంగాణ రైతులకు రైతు భరోసా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికే రైతు భరోసాకు అవసరమైన నిధులను సమకూర్చుకుంది సర్కార్. సంక్రాంతి పండుగ నుంచి రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.7500ల చొప్పున రైతు భరోసాను అందించేందుకు సిద్ధమైంది. రైతు భరోసాకు అవసరమైన విధివిధానాలను ఖరారు చేయడంపై దృష్టి సారించిన సర్కార్.. కేబినెట్ సబ్ కమిటీని నియమించింది.

దక్కించుకుంది.సుబ్లేడుకు చెందిన పోలెపొంగు జగ్గయ్య %-% కృష్ణకుమారికి కుమార్తె శ్రీలతతో పాటు కుమారుడు లక్ష్మణరావు ఉన్నారు. శ్రీలత సుబ్లేడులోని ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి వరకు, ఐదు నుండి 10వ తరగతి వరకు వైరా ఎస్సీ బాలికల హాస్టల్‌లో చదివింది. ఆతర్వాత ఇంటర్ విజయవాడలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో, బీఎస్సీ అశ్వారావుపేటలోని అగ్రికల్చర్ కాలేజీలో పూర్తి చేసింది. మహారాష్ట్రలో ఎమ్మెస్సీ(ప్లాంట్ పాథాలజీ) పూర్తి చేశాక, హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల పిహెచ్‌డి(%ూఎఅ%) పట్టా అందుకుంది. ఆపై అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికై, తాను బీఎస్సీ చదువుకున్న అశ్వారావుపేటలోని అగ్రికల్చర్ కాలేజీ లోనే పాఠాలు బోధిస్తోంది.తొలి ప్రయత్నంలోనే..! ఓ పక్క అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉ ద్యోగం చేస్తూనే, శ్రీలత అగ్రికల్చర్ సైంటిస్ట్ రెక్రూట్‌మెంట్ బోర్డ్(ఏఎస్ఆర్బీ) నిర్వహించే పరీక్షకు సిద్ధమైంది. ఈమేరకు తొలి ప్రయత్నంలో జాతీయ స్థాయిలో ఐదో ర్యాంక్ సాధించింది. తద్వారా మొక్కలపై పరిశోధన కోసం శాస్త్రవేత్తగా ఎంపిక కావాలనే తన లక్ష్యాన్ని నెరవేర్చుకుంది. వచ్చే నెలలో ఐకార్‌లో శాస్త్రవేత్తగా కొద్ది రోజుల్లో ఆమె పోస్టింగ్ అందుకోబోతున్నారు. మొక్కల వ్యాధి నివారణ, తక్కువ ఖర్చుతో రసాయన, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి అధిక, ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించేలా పరిశోధనలు చేయాలన్నదే తన లక్ష్యమని శ్రీలత వెల్లడించింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు శ్రీలతను అభినందించారు.

# దీప్తి జివాంజి, జ్యోతి యర్రాజీకి అభినందనలు తెలిపిన కేటీఆర్

అవార్డులు వరించాయి. ఈ నెల 17న రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా విజేతలు అవార్డులను అందజేయనున్నారు.

# నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శిగా మెరుగు చంద్ర మోహన్



హైదరాబాద్, జనవరి 02 (నమస్తే హైదరాబాద్) : నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్ యుజె (ఐ) 2024-2026 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ కార్యదర్శిగా, సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్ర మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మెరుగు చంద్రమోహన్ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలను మరియు పత్రికలు, న్యూస్ చానల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయస్థాయిలో పరిష్కరించే విధంగా నా ఆలోచన ఉండబోతుందని తెలిపారు. జాతీయ కార్యదర్శిగా తన ఎన్నికకు సహకరించిన ఎన్ యుజె (ఐ) జాతీయ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ శర్మ, త్రియుగ్ నారాయణ తివారి, టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పురుషోత్తం నారగౌని, అనిల్ కుమార్ తోకలకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో పోరాటం చేస్తామని తెలిపారు. ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శిగా మెరుగు చంద్రమోహన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల టిఎస్ జెయు రాష్ట్ర మరియు జిల్లాల నాయకులు హర్షం ప్రకటించారు.

# గచ్చిబౌలిలో సోలార్ విద్యుత్ ప్రారంభించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : సోలార్ ద్వారా సౌరశక్తిని వినియోగిస్తే, భూమిపై కర్బన ఉద్గారాలు తగ్గుతాయని, దాని వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల లోని హేమ సాయి లేక్ టవర్స్ అపార్టుమెంట్స్ లో రూ. 53 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 116 కె వి రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ని గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సహజ వనరులను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తరిగిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్దమైన సౌర శక్తిని వాడుకొని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. 116 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుచేసిన మొట్టమొదటి అపార్ట్మెంట్ ఇదే కావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. హేమ సాయి వెల్ఫేర్ అసోసియేషన్ ను గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ ప్రభుత్వం.. పునరుత్పాదక శక్తికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రిప్రగడ సత్యనారాయణ రావు , హేమ సాయి లేక్ వ్యూ టవర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ హరీష్ దామరాజు, వైస్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, సెక్రెటరీ శ్రీనివాస్ వోలేటి, ట్రెజరర్ రాజన్ బాబు, జాయింట్ సెక్రటరీ పరిమల్ సహు, అడిషనల్ సెక్రెటరీ ప్రతాప్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోటస్ నేషనల్ పాఠశాల 20 వ వార్షికోత్సవ వేడుకలు







హనుమకొండ, జనవరి 02 నమస్తే హైదరాబాద్ గౌతమి నగర్ డాక్టర్స్ కాలనీలోని లోటస్ నేషనల్ స్కూల్ లో విద్యార్థుల సృజనాత్మక శక్తిని ఉత్సాహాన్ని వెలికితీస్తూ జరిగిన 20వ వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ ఆర్. ఉమా రెడ్డి (అగ్రికల్చర్ యూనివర్సిటీ), టి గోపి (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ) పాల్గొని పాఠశాల కార్యక్రమాలను అభినందిస్తూ నేటి సమాజానికి అనుగుణంగా ఆటపాటలతో కూడిన విద్య,క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, ఇంటిని తలపించే పాఠశాల వాతావరణం అమ్మ ఒడిలాంటి కమ్మని పాఠశాల ఒడిలో ఉన్నట్లుగా ఉంది అని అన్నారు. సీబీఎస్ఈ విద్యతో పాటు వివిధ రంగాలలో విద్యార్థుల్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి దేవి కార్యక్రమాలను విజయవంతం చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, పాఠశాల అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు

# గంజాయి మత్తు పానీయాలు గుట్కాల మీద అవగాహన-జాగృతి పోలీస్ కళాబృందం





జనవరి 2 కాజీపేట్ (నమస్తే హైదరాబాద్ ): జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం 3:00 నుండి 4:30 గంటల వరకు కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మెయిన్ రోడ్ గవర్నమెంట్ పాఠశాల లో టీనేజ్ విద్యార్థులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్తు, చదువు యొక్క ప్రాముఖ్యత,రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని,మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై స్టూడెంట్స్ కి వివరించడం జరిగింది

ఈ కార్యక్రమానికి కాజీపేట ఎస్ ఐ శివకృష్ణ , బ్లూకోట్ పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, స్కూల్ హెడ్ మాస్టర్ మేడమ్ ,టీచర్లు మరియు కళాబృందం ఇంచార్జి డబ్ల్యూ ఏ ఎస్ ఐ శ్రీమతి నాగమణి , సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య పి సి పూల్ సింగ్ హెచ్ జి ఎస్, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, కలిపి మొత్తం 300 మంది పాల్గొన్నారు.

# జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శుభాకాంక్షలు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శేరిలింగమపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై,పలు సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి వివరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ శంకర్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో...ముగ్గుల పోటీలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు ఉమా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు







ఘట్కేసర్ జనవరి 2(నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నరసింహారెడ్డి, నరేష్ గౌడ్, తిరుమల్ రెడ్డి, బుధవారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని వారు తెలియజేశారు.

# మద్యానికి బానిసై ఉరేసుకొన్న కానిస్టేబుల్..



హైదరాబాద్, జనవరి 2: మద్యానికి బానిసైన ఓ పోలీస్ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ బస్తీలో చోటుచేసుకుంది. గత కొంత కాలంగా కానిస్టేబుల్ మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు తోటి సిబ్బంది తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2014 బ్యాచ్‌కు చెందిన జాతావత్ కిరణ్ (36) హైదరాబాద్‌లోని ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో గత కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ బస్తీలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. కిరణ్‌కి భార్య, పదేళ్ల లోపు వయసున్న ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వీరు నివాసం ఉంటున్న ఇంటిపై పోర్షన్‌లో అతడి సోదరుడు నివాసం ఉంటున్నారు కింది పోర్షన్‌లో కిరణ్ కుటుంబ సభ్యులు నివాసముంటున్నారు. కొంత కాలంగా మద్యానికి బానిసైన కిరణ్.. నిత్యం భార్యపిల్లలను వేధిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో కిరణ్ 4 రోజులు సెలవు తీసుకుని ఇంటికి వెళ్లాడు. అప్పట్నుంచి ఇంట్లో ఉన్న భార్య పిల్లలను ఇంటి నుంచి బయటికి పంపించి తలుపులు వేసుకొని తాగుతుండేవాడు. బుధవారం నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఇంటి వద్దనే ఉన్న కిరణ్ మరోమారు మద్యం సేవించి, భార్య పిల్లలతో గొడవ పడ్డాడు. అనంతరం వారిని బయటికి పంపించి తలుపులు వేసుకున్నాడు. దీంతో రోజు మాదిరిగానే అతడి భార్య, పిల్లలు ఇరుగు, పొరుగు ఇళ్లలో మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండి.. భోజనం చేసేందుకని ఇంటికి వచ్చారు. తలుపులు ఎంత కొట్టినా లోపలి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కిటికిలో నుంచి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. దీంతో బోరుమన్న అతడి భార్య, సోదరుడికి ఫోన్‌చేసి హుటాహుటీన కిరణ్‌ను యశోద ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు.

మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పి నరేష్ మాట్లాడుతూ.. కానిస్టేబుల్ ఇంటికి వెళ్లి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి పోస్ట్‌మార్టం కోసం తరలించాం. భారతీయ న్యాయ సనాహిత (బిఎన్ఎస్) సెక్షన్ 108 కింద సూసైడ్ కేసు నమోదు చేశాం. మృతుడు గత కొంతకాలంగా డిప్రెషన్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. కానిస్టేబుల్ మనోవేదనకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని అన్నారు. కాగా గత రెండు నెలలుగా తెలంగాణలోని పలు రాష్ట్రాల్లో పలువురు కానిస్టేబుళు వరుస ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే.

# సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా..?




రైతు భరోసా కోసం తెలంగాణ అన్నదాత ఆశగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే అసలైన రైతుకే ఆర్థిక భరోసా కల్పిస్తామని ప్రభుత్వం అంటుంటే%ా%. రకరకాల కండీషన్లు పెట్టి.. రైతులకు పథకం డబ్బు అందకుండా చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అసలు రైతు భరోసా అమలుకు ప్రభుత్వం పెట్టిన నిబంధన ఏంటి..? బీఆర్ఎస్ ఆరోపిస్తున్నట్లు ఒక్క పంటకు మాత్రమే ఆర్థిక సాయం అందిస్తారా..? కేబినెట్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు..? అనేదీ హాట్ టాపిక్‌గా మారింది.రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సంక్రాంతికి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఆ దిశగా స్పీడ్ పెంచుతోంది. సంక్రాంతికే రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ కూడా తీర్మానం చేయడంతో విధివిధానాల రూపకల్పనపై దృష్టి పెట్టింది ప్రభుత్వం. ఇందులో భాగంగా రైతు భరోసా ఎవరికి ఇవ్వాలని, ఎవరికి ఇవ్వొద్దనే దానిపై కసరత్తు చేస్తున్నారు.


గత బీఆర్ఎస్ ప్రభుత్వం బేషరతుగా రైతు బంధు చెల్లించింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అలా కాకుండా కొన్ని నిబంధనలు పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. అందులో ప్రధానంగా సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా చెల్లించాలని, దాంతో పాటు ఎకరాల విషయంలో కొంత కటాఫ్ పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. 7 నుంచి 10 ఎకరాల లోపు భూములు ఉన్న వారికే రైతు భరోసా చెల్లించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి డేటా సేకరిస్తోంది. అలాగే టాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా అనర్హులుగా ప్రకటించాలని సూచనప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై జనవరి 4న క్యాబినెట్ భేటీలో చర్చించాలని నిర్ణయించారు. రైతు భరోసాకు కోతలు విధించేందుకు రేవంత్ సర్కార్ కుస్తీలు పడుతుందని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. రుణమాఫీకి షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించారని ఆరోపించారు. రైతు భరోసా పథకానికి రైతుల నుంచి సెల్ఫ్? డిక్లరేషన్ తీసుకుంటారని ఆక్షేపించారు. మొత్తంగా సాగు చేసే వారికే భరోసా అందాలి. అసలైన రైతుకే ఆర్థిక సాయం అందించే ఆలోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉంటే%ా% రైతు భరోసా ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మరి ప్రభుత్వం ఫైనల్‌గా కేబినెట్ భేటీలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి..!

# అంగన్వాడి కేంద్రంలో యూనిఫామ్ పంపిణీ చేసిన మంగమ్మ



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్ వాడి కేంద్రాల్లో విద్యార్థులకు యూనిఫామ్ అందించాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని సిత్య తండాలో గురువారం అంగన్ వాడి కేంద్రంలోని విద్యార్థులకు అంగన్ వాడి టీచర్ భూక్య మంగమ్మ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో ప్రత్యేక దృష్టి పెట్టినందుకు చాలా సంతోషకరమన్నారు. విద్యార్థులు కావలసిన సౌకర్యాలు ప్రభుత్వం చేస్తుందన్నారు.

# జేఈఈ మెయిన్ సెషన్ 1 పరీక్షల తేదీలు ఇవే..




హైదరాబాద్, జనవరి 2: దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2025 జనవరి సెషన్ పరీక్షలు సమీపిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా ఈ పరీక్షలకు దాదాపు 13.8 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. గతేడాదికంటే గరిష్ఠంగా ఈ ఏడాది దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కాగా దేశవ్యాప్తంగా జేఈఈ మెయిన్ పేపర్-1 ఆన్‌లైన్ పరీక్షలు జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) బుధవారం ప్రకటించింది.ఎన్ఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి పేపర్ 1 పరీక్ష నిర్వహిస్తారన్న సంగతి తెలిసిందే. ఇక బీఆర్క్, బీప్లానింగ్ సీట్ల భర్తీకి పేపర్ 2ను నిర్వహిస్తారు. ఈ పరీక్ష జనవరి 30న మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు నిర్వహిస్తారు. హాల్‌టికెట్లను పరీక్ష తేదీకి మూడు రోజుల ముందు విడుదల చేయనున్నారు. ఇక జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 1 నుంచి 8 వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఎన్టీఏ షెడ్యూల్ ప్రకటించింది. జనవరి 19 నుంచి అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

సీటెట్ కీ, ఓఎంఆర్ ఆన్సర్ షీట్లు విడుదల.. డౌన్‌లోడ్ లింక్ ఇదే

కేంద్రీయ ఉపాధ్యాయ అర్హత పరీక్ష సీటెట్ (2024) ఆన్సర్ కీ విడుదలైంది. డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా సీటెట్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన ఓఎంఆర్ ఆన్సర్ షీట్లు, కీని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చారు. జనవరి 1 నుంచి 5వ తేదీ అర్ధరాత్రి 11.59గంటల వరకు ఇవి అందుబాటులో ఉంటాయి. ఆన్సర్ కీలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ గడువులోగా తెలియజేయాలని పేర్కొంది. అయితే ఒక్కో ప్రశ్నకు రూ.1000 చొప్పున (నాన్-రిఫండ్) చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ అభ్యర్థులు లేవనెత్తిన అభ్యంతరాలు సరైనవైతే వారు చెల్లించిన మొత్తాన్ని రిఫండ్ చేస్తారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం ఫైనల్ ఆన్సర్ కీ రూపొందిచి ఆ తర్వాత త్వరలోనే సీటెట్ ఫలితాలు కూడా వెల్లడించనున్నారు. ఆన్సర్ కీ డౌన్‌లోడ్ కోసం అభ్యర్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. సీటెట్ స్కోరును కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయ నియామకాల్లో పరిగణనలోకి తీసుకుంటారు. సీటెట్ స్కోర్‌కు జీవిత కాల వ్యాలిడిటీ ఉంటుంది.

# ఇస్తేమా ఏర్పాట్ల పరిశీలన



నమస్తే హైదరాబాద్ : శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ఈనెల 4,5 తేదీల్లో నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. కార్యక్రమానికి హాజరయ్యే వారికి వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు, డా.రేవతి, అధికారులు, ముస్లిం మత పెద్దలు తదితరులు ఉన్నారు.

# సినిమా



# ఫ్యాన్స్‌కు పండగే



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమా విడుదలకు కౌంట్ డౌన్ మొదలైంది . ఈ చిత్రం జనవరి 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. అభిమానుల అంచనాలను రెట్టింపు చేసేలా ట్రైలర్‌ను విడుదల చేశారు. 'గేమ్ ఛేంజర్' సినిమా ట్రైలర్ గురువారం (జనవరి 2) విడుదలైంది. %యూ% రాజమౌళి ట్రైలర్‌ను విడుదల చేసి శుభాకాంక్షలు తెలిపారు. మెగా అభిమానులకు ఈ ట్రైలర్ బాగా నచ్చింది. సినిమా విడుదల కోసం వారు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా మెగాభిమానులకు మరింత జోష్ ఇచ్చేలా మరో అప్డేట్ ఇచ్చారు మేకర్స్. గేమ్ ఛేంజర్' సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌పై చిత్రబృందం అధికారిక ప్రకటన విడుదల చేసింది. జనవరి 4వ తేదీన రాజమండ్రి వేదికగా ఈ మెగా ఈవెంట్ నిర్వహించబోతున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఫంక్షన్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు ప్రకటించారు. దీంతో మెగాభిమానుల ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. బాబాయి, అబ్బాయిలను ఒకే వేదికపై చూసేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నామంటున్నారు మెగా ఫ్యాన్స్గా 'గేమ్ ఛేంజర్' సినిమాలో రామ్ చరణ్‌కి జోడీగా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ నటించింది. పొలిటికల్ థ్రిల్లర్‌తో పాటు ఫ్యామిలీకి నచ్చే సెంటిమెంట్ కథాంశంతో ఈ సినిమా ఉంటుందనే ట్రైలర్ ద్వారా నిరూపితమైంది. ఓవరాల్‌గా ఈ సినిమా మెగాభిమానులకు మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా ఉండనుందని తెలుస్తోంది. ఈ సినిమాలో అంజలి, ఎస్.జె. సూర్య, సముద్రఖని, శ్రీకాంత్, నవీన్ చంద్ర, సునీల్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. థమన్ ఈ సినిమాకు సంగీతం అందించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన రా మచ్చా, నానా హైరానా, జరగండి, ధోప్ పాటలు యూట్యూబ్ లో ట్రెండింగ్ లో నిలిచాయి. ఇక కొన్ని గంటల క్రితమే రిలీజ్ చేసిన ట్రైలర్ కూడా నెక్స్ట్ లెవెల్ ఉందంటున్నారు మెగా ఫ్యాన్స్.

# రాత్రి నిద్రకు ముందు జాజికాయ నీళ్లు తాగితే ఏం జరుగుతుందో తెలుసా?



ఆయుర్వేధంలో జాజికాయకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో రోగాలను సహజ సిద్ధంగా నయం చేయడంలో జాజికాయ ప్రభావవంతంగా పని చేస్తుంది. చిటికెడు జాజికాయ పొడి కలిపిన నీరు తాగితే ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయుర్వేధ నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సంబంధిత సమస్యలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే రోజూ జాజికాయ నీటిని రాత్రి పడుకునే ముందు తాగాలట. జాజికాయ నీటిలో విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ డి వంటి మంచి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం

గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యలు ఉన్నవారు ఖచ్చితంగా జాజికాయ నీటిని వారి రోజువారీ డైట్ ప్లాన్‌లో భాగం చేసుకోవాలి. జాజికాయ నీటిలో ఉండే పదార్థాలు పేగు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అంతే కాకుండా నిద్రలేమి సమస్యను అధిగమించేందుకు ఔషధ గుణాలున్న ఈ డ్రింక్ సహాయం చేస్తుంది.

రక్తపోటును నియంత్రిస్తుంది

మీకు కూడా అధిక రక్తపోటు ఉందా? మీ సమాధానం అవును అయితే.. పొటాషియం అధికంగా ఉండే జాజికాయ నీటిని క్రమం తప్పకుండా తాగడం అలవాటు చేసుకోవల్సిందే. తద్వారా మీ రక్తపోటును నియంత్రించవచ్చు. నోటి దుర్వాసన పోవాలంటే జాజికాయ నీళ్లు తాగాల్సిందే. అంతేకాకుండా, జాజికాయ నీరు మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఈ సహజ పానీయం జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి కూడా తీసుకోవచ్చు.ఎప్పుడు త్రాగడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది?

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం మంచి ఆరోగ్య ఫలితాలను పొందడానికి రాత్రి పడుకునే ముందు జాజికాయ పొడి కలిపిన నీటిని సేవించాలి. జాజికాయ నీరు మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలను చూపుతుంది. అయితే ఈ నేచురల్ డ్రింక్ ను సరైన మోతాదులో, సరైన రీతిలో తీసుకోవడం వల్ల మాత్రమే దీని ప్రయోజనాలను పొందడం సాధ్యమవుతుంది.

జాజికాయ నూనె

జాజికాయ నూనె రుచి కూడా చాలా మేలు చేస్తుంది. దీనిని వంటలలో తక్కువగా ఉపయోగించాలి. ఈ నూనెలో ఎక్కువగా ఔషధ, సౌందర్య కారకాలు ఉంటాయి. అందుకే ఆయుర్వేదంలో దీనికి అధిక ప్రాముఖ్యత ఉంది. జాజికాయలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. వీటిని మోనోటెర్పెనెస్ అంటారు. దీనితో పాటు, ఇందులో సబినెన్, టెర్పినోల్, పినేన్ కరాకాలు కూడా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, మధుమేహం, ఆర్థరైటిస్ వంటి శరీరంలో దీర్ఘకాలిక శోథ ఆరోగ్య పరిస్థితుల నుంచి ఉపశమనం కలిగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

జాజికాయలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇవి చర్మంపై మొటిమలు, మచ్చలను తొలగించడానికి సహాయపడుతుంది. జాజికాయ నూనెను అరోమాథెరపీకి కూడా ఉపయోగించవచ్చు. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దీఈ నూనెను ఉపయోగించడానికి కాటన్ బాల్ వినియోగించాలి.

# హోండా ఎలక్ట్రిక్ స్కూటర్‌ను బుక్ చేశారా..? త్వరపడకుంటే మీకు నిరాశ తప్పదంతే..!



స్కూటర్ విభాగంలో హోండా యాక్టివా నెలకొల్పిన రికార్డులు అందరికీ తెలిసినవే. స్కూటర్ అంటే యాక్టివా అనే స్థాయిలో జోరుగా విక్రయాలు జరిగాయి. ఫ్యామిలీ స్కూటర్ గా అందరి అభిమానం పొందింది. ఇప్పటికీ ఆ విభాగంలో నంబర్ వన్ స్థానంలోనే కొనసాగుతోంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా పెరిగిన నేపథ్యంలో వివిధ కంపెనీలు ఈవీలను విడుదల చేశాయి. హోండా కంపెనీ కొంచెం ఆలస్యంగా దీనిలో చేరినా, ఈ రెండు స్కూటర్లతో మార్కెట్ ను తనవైపు తిప్పుకుంటోంది. హోండా యాక్టివా ఈ స్కూటర్ ను బెంగళూరు, ఢిల్లీ, ముంబైలోని కంపెనీ డీలర్ల షాపులలో రూ.వెయ్యి చెల్లించి బుక్కింగ్ చేసుకోవచ్చు. హోండా క్యూసీ1 ఈవీ ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు, హైదరాబాద్, ఛండీగఢ్ లోని అథరైజ్డ్ డీలర్ల షాపుల్లో అందుబాటులో ఉంటుంది. ఈ రెండు స్కూటర్లను 2024 నవంబర్ లో ఆవిష్కరించారు. అయితే జనవరిలో జరిగే భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2025లో వీటిని ధరలను వెల్లడిస్తారు.హోండా యాక్టివా ఈ స్కూటర్ లో స్వాపబుల్ బ్యాటరీని ఏర్పాటు చేశారు. ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, సైడ్ ఇండికేటర్ల విషయంలో చిన్న చిన్న మార్పులు ఉన్నాయి. దీనిలో 1.5 కిలోవాట్ అవర్ బ్యాటరీలను ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జింగ్ తో సుమారు 102 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 80 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. స్టాండర్డ్, స్పోర్ట్స్, ఎకానమీ అనే మూడు రకాల రైడింగ్ మోడ్ లతో వచ్చింది.

హోండా క్యూసీ1 స్కూటర్ లో 1.5 కిలోవాట్ అవర్ ఫిక్స్ డ్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. సింగిల్ చార్జితో సుమారు 80 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. గంటకు 50 కిలోమీటర్ల గరిష్ట వేగంతో పరుగులు తీస్తుంది. ఐదు అంగుళాల ఎల్సీడీ ఇన్ స్ట్రుమెంటల్ ప్యానెల్, యూఎస్బీ టైప్ సి పోర్ట్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఈ రెండు స్కూటర్లకు ఫీచర్ల పరంగా చాలా దగ్గర పోలిక ఉంది. కొన్ని చిన్న చిన్న వ్యత్యాసాలు మినహా ఒకేలా ఉంటాయి. యాక్టివా ఈ మాదిరిగా క్యూసీ1లో ఎల్ఈడీ డీఆర్ఎల్, ర్యాప్ రౌండ్ టైల్ లైట్, కొన్ని క్రోమ్ ఎలిమెంట్లు ఉండవు. అలాగే ముందు భాగంలో ఈ స్కూటర్ కు డిస్క్ బ్రేకులు, క్యూసీ1కు డ్రమ్ బేక్ లు ఉంటాయి.

# సిడ్నీ టెస్ట్‌కు వర్షం ముప్పుందా?

శుక్రవారం నుంచి అంటే జనవరి 3 నుంచి జనవరి 7 వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదో టెస్టు మ్యాచ్ జరగనుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 2-1తో సిరీస్‌లో ఆధిక్యంలో ఉంది. అందువల్ల, సిరీస్‌ను సమం చేయడానికి, అలాగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని నిలబెట్టుకోవాలంటే, సిడ్నీలో భారత జట్టు కచ్చితంగా గెలవాలి. అయితే అంతకు ముందు, సిడ్నీ పిచ్‌లో ఎవరికి అనుకూలంగా ఉంటుంది? ఐదు రోజుల పాటు ఇక్కడ వాతావరణం ఎలా ఉంటుంది? మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగిస్తుందా? తదితర విషయాలు తెలుసుకుందాం రండి.ఆస్ట్రేలియాలోని ఇతర పిచ్‌ల మాదిరిగానే ఈ గ్రౌండ్‌లోని పిచ్ కూడా బౌలర్లు, బ్యాటర్లకు ఎంతగానో సహకరిస్తుంది. ఆరంభంలో పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటే, రోజులు గడిచేకొద్దీ స్పిన్నర్లు కూడా ఈ పిచ్‌పై ఆధిపత్యం చెలాయించవచ్చు. ఈ వికెట్‌లో స్పిన్నర్లు అద్భుతంగా రాణిస్తున్నందున నాథన్ లియాన్ ఇక్కడ టీమ్ ఇండియాకు పెద్ద సమస్యగా మారవచ్చు. ఈ రంగంలో భారత్ రికార్డు గురించి చెబుతూ.. 2004లో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై టీమిండియా 7 వికెట్లకు 705 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఈ మైదానంలో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు. అందుకే రేపటి మ్యాచ్ లోనూ టీమిండియా నుంచి అదే ప్రదర్శన వెలువడుతుందనేది అభిమానుల ఆశ.

వాతావరణ నివేదిక ప్రకారం, సిడ్నీలో వర్షం పడే అవకాశం లేదు. అంటే అభిమానులు ఎలాంటి ఆందోళన లేకుండా మ్యాచ్‌ని వీక్షించవచ్చు. అయితే మ్యాచ్ చివరి రోజు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. అంటే వర్షం కారణంగా ఐదో రోజు ఆటకు అంతరాయం ఏర్పడవచ్చు. లేదంటే మ్యాచ్ తొలిరోజు 11%, రెండో రోజు 3%, మూడో రోజు 3% వర్షం కురిసే అవకాశం ఉంది. అదే విధంగా నాలుగో రోజు వర్షం పడే అవకాశం 7 శాతం ఉంటే, మ్యాచ్ చివరి రోజు 80 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 03-01-25 (4).pmd 4 1/3/2025, 12:36 AM